

కిడ్నీ రోగికి మంత్రి రాజా సహాయం

ప్రజాశక్తి - కోటనందూరు

రోడ్లు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. తుని 17వ వార్డులో ఉప్పలపల్లి అప్పారావు గత కొంత కాలంగా రెండు కిడ్నీలు పని చేయక మంచం పైనే ఉండడంతో స్థానిక నాయకులు మంత్రి దాడిశెట్టి రాజా దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన మంత్రి రాజా తక్షణ సహాయంగా రూ.లక్ష నిత్యావసర వస్తువులను తుని పట్టణ కౌన్సిల్ సభ్యులు ఏలూరు బాలు, స్థానిక కౌన్సిలర్ దివాణం ద్వారా కుటుంబ సభ్యులకు అందజేశారు.


బాధితులకు సహాయం అందజేస్తున్న బాలు, దివాణం

ఆరోగ్యశ్రీపై అవగాహన కల్పించాలి

ఆరోగ్యశ్రీ ట్రైనింగ్ మాన్యువల్ బుక్‌లెట్ల ఆవిష్కరణ

ప్రజాశక్తి - కాకినాడ

డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకంపై ప్రజలకు పూర్తి స్థాయి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించారు. డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ ట్రస్టు రూపొందించిన ఆరోగ్యశ్రీ ట్రైనింగ్ మాన్యువల్ బుక్లెట్లను మంగళవారం కాకినాడ కలెక్టరేట్‌లో కలెక్టర్ కృతికా శుక్లా జిల్లా ఆరోగ్యశ్రీ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. జిల్లాలో 620 మంది సచివాలయ ఏఎన్‌ఎంలకు, 82మంది ఆరోగ్యమిత్రలకు ఈ బుక్లెట్లను ఆరోగ్యశ్రీ టీం లీడర్ల ద్వారా పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ బుక్లెట్ ద్వారా ఏఎన్ఎం, ఆరోగ్యమిత్ర విధులు, పథకం ద్వారా అందిస్తున్న వైద్య సేవల వివరాలు సమగ్రంగా వివరించినట్టు తెలిపారు. ఈ బుక్లెట్ ని క్షుణ్ణంగా పరిశీలించి ప్రజలకు ఆరోగ్యశ్రీ పథకంపై పూర్తి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ క్షేత్ర సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా ఆరోగ్యశ్రీ సమన్వయకర్త డా. పి రాధాకృష్ణ, మేనేజర్ కె.నవీన్, ఆరోగ్యశ్రీ సిబ్బంది పాల్గొన్నారు.


బుక్‌లెట్లు ఆవిష్కరిస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా, ఆరోగ్యశ్రీ అధికారులు


మృతుడు రాము కుటుంబ సభ్యులతో ధైర్యం చెబుతున్న డిఐజి పాలరాజు

శృంగవృక్షం బాధితులకు డిఐజి పరామర్శ

ప్రజాశక్తి- కోటనందూరు

తొండంగి పోలీస్ స్టేషన్ పరిధి శృంగవృక్షంలో నూకాలమ్మ జాతర సంద ర్భంగా ఈ నెల 21న రాత్రి జరిగిన ఘర్షణలో పెత్తందారుల చేతిలో తీవ్ర గాయాలై నడిపల్లి రాము మృతిచెందగా, శృంగవృక్షం గ్రామానికి చెందిన మరి కొంతమంది గాయడ్డారు. ఈ ఘటనపై మంగళవారం ఏలూరు రేంజ్ డిఐజి జి.పాలరాజు, కాకినాడ జిల్లా ఎస్పి ఎం.రవీంద్రనాథ్ బాబుతో కలిసి బాధితులను, మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాధితులకు జిల్లా పోలీస్ శాఖ తరపున అండగా ఉంటామని భవిష్యత్‌లో ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు భద్రతను కల్పిస్తామని ధైర్యం చెప్పారు. సంఘటనకు కారకులైన నిందితులపై చట్టపరంగా ఇప్పటికే కఠినమైన చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులకు, బంధువులకు పూర్తి భరోసా ఇచ్చే విధంగా విధులు నిర్వహించాలని జిల్లా పోలీసులకు డిఐజి పాలరాజు సూచించారు. ఆయన వెంట స్థానిక పోలీసులు ఉన్నారు.

వేతనాలు పెంచాలని ఆశాల ధర్నా

- రూ. 26వేలు ఇవ్వాలని డిమాండ్ - డిఎంహెచ్ఒ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ, ధర్నా

ప్రజాశక్తి - కాకినాడ

ఆశ వర్కర్ల సమస్యలపై సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. సుందరయ్య భవన్ నుండి ర్యాలీగా డిఎంహెచ్ఒ కార్యాలయం చేరుకుని వందలాది మంది ఆశా కార్యకర్తలు సమస్యలపై నినాదాలు చేశారు. ఆశా వర్కర్లకు రక్షణ కల్పించాలని, దాడులు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అధికారుల వేధింపులు ఆపాలని, జాబ్ చార్ట్ విడుదల చేయాలని, అధిక పనిభారాన్ని తగ్గించాలని, ఆశా వర్కర్ల నియామకాలలో రాజకీయ జోక్యాన్ని నివారించాలని, చనిపోయిన ఆశ వర్కర్ల కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న పారితోషకాల స్థానంలో కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు జి.బేబీరాణి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నర్ల ఈశ్వరి, చంద్రమళ్ల పద్మ, సిఐటియు అధ్యక్ష, కార్యదర్శులు దువ్వ శేషబాబ్జి, చెక్కల రాజ్ కుమార్, సిఐటియు నగర అధ్యక్షులు పలివెల వీరబాబులు మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని ఆంధ్రప్రదేశ్‌లో ఆశాలకు ఇతర రాష్ట్రాల కంటే అధనంగా వేతనాలు చెల్లిస్తున్నామన్నప్పుడు కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాలలో ఆశా కార్యకర్తల ఎంత చెల్లిస్తున్నారో తెలుసుకోవాలని ఎద్దేవా చేశారు. కొన్ని రాష్ట్రాల్లో ఈ మధ్యకాలంలోనే ఆశాల నియామకాలు చేశారని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆశాల చేత చేయిస్తున్న గొడ్డు చాకిరి ఇతర ఏ రాష్ట్రాలలో కూడా లేదని విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చిన సెల్ ఫోన్లు పనిచేయడం లేదని, అప్పుడప్పుడు ఇస్తున్న రూ.10వేల వేతనంలో సొంత ఫోన్లు కొనుకుని సర్వేలు చేయాలని, రికార్డులు కూడా మీరే కొనుక్కోవాలని అధికారులు ఒత్తిడి చేయడం మానుకోవాలన్నారు. అధికార పార్టీ నేతల పేరుతో ఆశా వర్కర్లపై దాడులు చేస్తుంటే, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కళ్ళుమూసుకుని ఏమి జరగనట్టు ఉంటున్నారని, దాడులు చేసిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని, దాడులపై మౌనం వహించిన అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా అధికారుల ఆదేశాల పేరుతో ఆశా వర్కర్లపై పని భారం పెంచుతూ అధికారులు చేయాల్సిన సర్వేలను సైతం ఆశా వర్కర్లతో చేయిస్తున్నారని విమర్శించారు. 104 వాహనం వస్తున్న ప్రాంతాలలో ఉద్యోగుల భోజనాలు, టిఫిన్ల ఖర్చులు సైతం ఆశ వర్కర్ల దగ్గర వసూలు చేస్తున్నారని, వ్యాక్సిన్ క్యారేజీలను ఆశ వర్కర్లతో తెప్పిస్తూ కనీసం దారి ఖర్చులు కూడా ఇవ్వడం లేదని, వెయ్యి జనాభాకు ఒక ఆశ వర్కర్ చేత పనిచేయించాల్సి ఉండగా పనిచేయిస్తున్నారని అన్నారు. తక్షణమే పనిభారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. కాకినాడ జీజీహెచ్ పురుడు కేసులు తీసుకువెళ్తున్న సందర్భంలో జీజీహెచ్ సిబ్బంది, సెక్యూరిటీ గార్డులు ఆశా కార్యకర్తలను లోపలికి అనుమతించకుండా గర్భిణులు కుటుంబసభ్యుల ముందే అవమానకరంగా మాట్లాడుతున్నారని తెలుపుతూ వినతిపత్రాన్ని జిల్లా డిఎంహెచ్ఒ డాక్టర్ రమేష్‌కు అందజేశారు. దీనిపై ఆయన మాట్లాడుతూ ఆశాలకు జాబ్ చార్ట్ విడుదల చేస్తామని, జిల్లా నుండి సర్వేలను ఆశాల చేత చేయించాలని ఎటువంటి ఆదేశాలు ఇవ్వలేదని తెలిపారు. దిగువస్థాయి అధికారుల వేధింపులు ఉన్నట్లయితే తక్షణమే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఇతర పెండింగ్ డిమాండ్లపై యూనియన్ నాయకత్వాన్ని చర్చలకు ఆహ్వానించారు. కార్యక్రమంలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐరుబండి చంద్రవతి మద్దతుగా మాట్లాడారు. సిఐటియు జిల్లా కోశాధికారి మలకా రమణ, జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు రొంగల ఈశ్వరరావు, షేక్ పద్మ, నక్కెళ్ల శ్రీను, మేడిశెట్టి వెంకటరమణ, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు నొక్కు లలిత, ఎం.భారతి, ఆర్.నాగలక్ష్మి, ఎం.లక్ష్మి, సిహెచ్. వెంకటలక్ష్మి, మలకా నాగలక్ష్మి, చెక్కల వేణు, వి.ఉమావతి, ఎస్.సత్యవతి, భవాని తదితరులు పాల్గొన్నారు.


డిఎం హెచ్ ఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్న ఆశ కార్యకర్తలనుద్దేశించి సమస్యలపై మాట్లాడుతున్న శేషబాబ్జి

(ఇన్‌సెట్‌లో పైన) డిఎంహెచ్ఒ కార్యాలయానికి ప్రదర్శనగా వస్తున్న ఆశావర్కర్లు, (కింద) సమస్యలపై డిఎంహెచ్ఒ రమేష్‌కు వివరిస్తున్న యూనియన్ గౌరవాధ్యక్షురాలు బేబి రాణి

ఎటిఎం చోరీ యత్నం కేసులో వాలంటీర్ విధులు నుంచి తొలగింపు...

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

సామర్లకోట మండలం గోలివారి కొత్తూరు గ్రామం వాలంటీర్ రాయి నాగేంద్ర బాబును విధుల నుంచి శాశ్వతంగా తొలగిస్తూ సామర్ల కోట ఎంపిడిఒ కార్యాలయ అధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ నెల 15 అర్ధరాత్రి సామర్లకోట మండలం జీ.మేడపాడులోని ఎస్‌బిఐ ఎటిఎంలో చోరీయత్నానికి పాల్పడ నట్లు పోలీసులు నిర్ధారించి నాగేంద్రబాబును ఈ నెల 21వ తేదీన అరెస్టు చేసి రిమాండ్‌కు పంపిన విషయం విదితమే. నాగేంద్రబాబుపై పోలీస్ కేసులు నమోదు చేసి, కోర్టుకు అప్ప గించిన కారణంగా ప్రభుత్వ నిబంధనలను అనుసరించి జి.మేడపాడు పంచాయతీ కార్య దర్శి రెడ్డి, సచివాలయ మహిళా పోలీసులు ఇచ్చిన నివేదిక ప్రకారం విధుల నుండి శాశ్వ తంగా తొలగించినట్లు అధికారులు తెలిపారు.

భూగర్భ జలాలు పరిరక్షించండి

ప్రజాశక్తి - పెద్దాపురం

వర్షపు నీరు వృధాగా పోకుండా భూగర్భ జలాలుగా పరిరక్షించాలని యువ చైతన్య సేవాసమితి చైర్మన్ నల్లా లీలా వినోద్ కుమార్ అన్నారు. యువ చైతన్య సేవా సమితి, నెహ్రూ యువ కేంద్ర, యువజన వ్యవహారాల శాఖ, కాకినాడ క్రీడా మంత్రిత్వ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక శ్రీ వీర్రాజు హై స్కూల్‌లో భూగర్భ జలాల పరిరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. దీనిపై విద్యార్థులకు చిత్ర లేఖనం పోటీలు నిర్వహించి విజేతల యిన వి ప్రకాష్ రాజ్, కె.గోవింద్, ఎఎల్ నారాయ ణలకు హెచ్ఎం లక్ష్మీనారాయణ, డ్రాయింగ్ టీచర్ వాణి, వైసిఎస్ఎస్ కార్యదర్శి రాధా శ్రావణి బహుమతులు అందజేశారు.

వృద్ధుల సంక్షేమానికి ప్రత్యేక కౌన్సెలింగ్ కేంద్రం


జాతీయ వృద్ధుల హెల్ప్ లైన్ కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న అధికారులు

ప్రజాశక్తి - కాకినాడ

వయోవృద్ధుల నుంచి వచ్చే ఫిర్యాదులను పరిశీలించి, తొలిదశలో కౌన్సెలింగ్ ద్వారా పరిష్కరించేందుకు వీలుగా డివిజన్ స్థాయిలో ప్రత్యేక కౌన్సెలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు కాకినాడ ఆర్‌డిఒ బివి రమణ తెలిపారు. మంగళవారం ఆయన కార్యాలయ సమావేశ మందిరంలో తల్లిదండ్రులు, వయోవృద్ధుల సంక్షేమ చట్టం-2007, సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆర్‌డిఒ కార్యాలయంలో ఏర్పాటు చేసే ప్రత్యేకంగా కౌన్సెలింగ్ కేంద్రంలో వివిధ శాఖల అధికారులు, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ల ప్రతినిధులు ఉంటారని, ఈ కేంద్రం ద్వారా వారంలో ఒకరోజు వృద్ధుల నుంచి వచ్చే ఫిర్యాదులను చట్ట పరిధిలో త్వరితగతిన పరిష్క రించనున్నట్లు ఆర్‌డిఒ రమణ తెలిపారు. విభిన్న ప్రతిభావంతులు, ట్రాన్స్‌జెండర్, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఎడి వి.కామరాజు మాట్లాడుతూ సమన్వయ శాఖల అధికారులతో కలిసి చట్ట పరంగా వృద్ధులకు ఉన్న హక్కులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు బి.సత్యనారాయణరాజు ప్రత్యేకంగా కౌన్సెలింగ్ సేవలు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నందుకు ఆర్‌డీవోకు కృతజ్ఞతలు తెలియ జేశారు. ఫ్యామిలీ ఫిజీషియన్, 104 సేవలు, ఆసుపత్రుల్లో ప్రత్యేక ఏర్పాట్లు తదితరాలపై డిఎంహెచ్ఒ ఆర్.రమేష్ వివరించారు. హెల్ప్‌ఏజ్ ఇండియా ప్రతినిధి పి.శ్యామ్‌కుమార్ తల్లిదండ్రులు, వయోవృద్ధుల సంక్షేమచట్టంలోని వివిధ సెక్షన్లను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. డివిజన్ స్థాయి ట్రిబ్యునల్‌కు ఆర్‌డిఒ ఛైర్‌పర్సన్‌గా ఉంటారని, అప్పీలేట్ ట్రిబ్యునల్‌కు జిల్లా కలెక్టర్ ఛైర్‌పర్సన్‌గా ఉంటారని వివరించారు. మెయింటెనెన్స్ ఏర్పాట్లు, వద్ధాశ్రమాల ఏర్పాటు, నిబంధనల ఉల్లంఘనలకు తీసుకునే చర్యలు, వయోవద్ధులకు ఆరోగ్య మద్దతు తదితర అంశాలను వివరించారు. ఈ సందర్భంగా జాతీయ వృద్ధుల హెల్ప్ లైన్ 14567 కరపత్రాన్ని అతిథులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం (పెద్దాపురం) అధ్యక్షులు సూర్యనారాయణమూర్తి, డివిజనల్ ట్రిబ్యునల్ సభ్యులు ఆర్.రవిశంకర్ పట్నాయక్ తదితరులు హాజరయ్యారు.

ఎస్‌సి, ఎస్‌టి సమస్యల పరిష్కారానికి కృషి

కాకినాడ డివిజన్ పరిధిలో ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా కషిచేయడం జరుగుతుందని కాకినాడ ఆర్‌డిఒ బివి రమణ అన్నారు. మంగళవారం ఆర్‌డిఒ రమణ అధ్యక్షతన డివిజన్ స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీస్) సమావేశం జరిగింది. సమావేశానికి కాకినాడ డిఎస్‌పి కె.మురళీకృష్ణారెడ్డితో పాటు జిల్లాస్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు డోకుబుర్ర భద్రం, డాక్టర్ మోకా పవన్ కుమార్, బండి వీరలింగేశ్వరరావు, పిల్లి జ్యోతి, గంగవంసం త్రినాథ్ దేవ్‌తో పాటు డివిజన్ స్థాయి కమిటీ సభ్యులు, వివిధ మండలాల తహాశీల్దార్లు హాజరయ్యారు. తొలుత కాకినాడ డివిజన్లో నమోదైన ఎస్సీ, ఎస్టీ కేసులు, వాటి పురోగతి, బాధితులకు సహాయం పంపిణీ, ఉపాధి కల్పన, కుల ధ్రువీకరణ పత్రాల మంజూరు, గత సమావేశ నిర్ణయాలు తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. ఆర్‌డీవో బీవీ రమణ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీస్ కేసులను పరిశీలించి అర్హులైన బాధితులకు సహాయం అందజేయనున్నట్టు తెలిపారు. డివిజన్ పరిధిలో కుల ధ్రువీకరణ పత్రాలు జారీలో ఏటువంటి జాప్యం లేకుండా ఆయా మండల తహాశీల్దార్లు చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు రెవెన్యూ, పోలీస్ ఇతర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. డివిజన్ స్థాయి సభ్యులు లేవనెత్తిన అంశాల పరిష్కారానికి సంబంధిత అధికారులు తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆర్‌డిఒ రమణ తెలిపారు. డిఎస్‌పి మురళీకష్ణా రెడ్డి మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు తమ దృష్టికి తీసుకొచ్చిన వివిధ సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. సమావేశంలో విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ డివిజన్ స్థాయి కమిటీ సభ్యులు సాపె సుధాకర్, సిద్ధమటపు రాజు, కాకినాడ డివిజన్ పరిధిలో ఉన్న వివిధ మండలాల తహాశీల్దార్లు, సాంఘిక సంక్షేమ అధికారులు తదితరులు హాజరయ్యారు.

శ్రీచైతన్యలో అబాకస్ పోటీలు

ప్రజాశక్తి - కాకినాడ

స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో అబాకస్, మారథాన్ జోనల్ లెవెల్ పోటీలు నిర్వహించారు.. ఈ పోటీలలో కాకినాడ-1, కాకినాడ-4, కాకినాడ-6, యానాం, పాయకరావుపేట పాల్గొన్నాయి. కార్యక్రమాన్ని ఎజిఎం ఎం.వి సురేష్, ఆర్ఐ గోపినాథ్ జ్యోతిప్రజ్వలనతో ప్రారంభించారు. శ్రీచైతన్య అకాడమిక్ ప్రోగ్రాం, కరిక్యులమ్ ఆక్టివిటీస్‌లో నెంబర్ వన్‌గా గుర్తింపు పొందిందని సురేష్ అన్నారు. ముఖ్య అతిథిగా నన్నయ యూనివర్సిటీ ప్రొఫెసర్ రాధా మాధవి మాట్లాడుతూ అబాకస్ పోటీలవలన పిల్లలో సృజనాత్మక శక్తి,వేగం, నారథాన్ పోటీలవలన పిల్లలలో వ్యక్తీకరణ నైపుణ్యాలు, కథనం చెప్పడం, నాటకీకరణం అభివృద్ధి చెందుతాయన్నారు.. అనంతరం పోటీలలో విజేతలకు బహు మతులు అందజేశారు. ప్రిన్సిపాల్స్, ఇన్‌చార్‌జలు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



అబాకస్ విజేతలతో ఉపాధ్యాయులు


మహాజన సభలో లో ప్రసంగిస్తున్న సిఇఒ సత్యనారాయణ

అభివృద్ధి పథంలో రాయ భూపాలపట్నం సొసైటీ

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండలం రాయ భూపాలపట్నం సొసైటీ అభివృద్ధి పథంలో పయనిస్తోందని సొసైటీ చైర్మన్ నల్లల నాగేంద్రబాబు తెలిపారు. మంగళవారం సొసైటీలో జరిగిన రాయ భూపాలపట్నం సొసైటీ మహాజన సభకు ఆయన అధ్యక్షత వహించి ప్రసంగించారు. సొసైటీ సిఇఒ ఎన్‌వివి సత్యనారాయణ మాట్లాడుతూ ఈ సొసైటీ ద్వారా పంట రుణాలుగా రూ.6 కోట్ల 80 లక్షలు రైతులకు అందజేశా మన్నారు. అలాగే దీర్ఘకాలిక రుణలుగా రూ 4,10 లక్షలు, ఎస్ టి రుణాలుగా రూ 4 కోట్ల 50 లక్షలు అందజేశామ న్నారు. ఈ ఏడాది సొసైటీ ద్వారా రూ 50 లక్షలు ఎరువుల వ్యాపారం చేశామన్నారు. రూ.కోటి 48 లక్షలు డిపాజిట్లుగా సేకరించామన్నారు. సభలో సొసైటీ మాజీ చైర్మన్ జి వీరభద్రరావు, పుట్టా వెంకటరావు, గుణ్ణం నల్లయ్య, బట్రెడ్డి వెంకటేష్, రైతులు, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో మళ్లీ పోటీ చేస్తా...

- ఎంఎల్ఏ పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్

ప్రజాశక్తి- రౌతులపూడి


2019 సార్వత్రిక ఎన్నికల్లో ప్రతిపాడు నియోజవర్గ ప్రజలు ఎంఎల్ఏగా గెలిపించారని రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో ప్రతిపాడు నియోజకవర్గ నుంచి మరల వైసిపి ఎంఎల్ఏ అభ్యర్థిగా పోటీ చేస్తానని, నియోజవర్గ ప్రజలు ఆశీర్వదించాలని ఎంఎల్ఏ పర్వత శ్రీపూర్ణచంద్ర ప్రసాద్ మంగళ వారం ప్రకటించారు. రౌతులపూడిలో డ్వాక్రా మహిళలకు నూతనంగా మంజూరైన ఆసరా చెక్కులను పంపిణీ చేసేందుకు విచ్చేసిన ఎంఎల్ఏ పర్వత పై వ్యాఖ్యలు చేశారు. 2019 సార్వత్రిక ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత సిఎం జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని కొనియాడారు మూడవ విడత ఆసరా పథకంలో రౌతులపూడి మండలానికి 793 సంఘాలకు సుమారు రూ.ఐదు కోట్ల 15 లక్షల 18 వేల నిధులు విడుదల చేశారని, లబ్ధిదారులకు సంబంధించిన బ్యాంక్ అకౌంట్లో ఈ మొత్తం జమ చేయనున్నట్టు తెలిపారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో 94 వేల కుటుంబాలు నివసిస్తుండగా 89,400 కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వర్తింపు జరుగుతోందన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తిరుమల రాయలు, సర్పంచ్ అర్జమ్మ, డిసిసిబి డైరెక్టర్ మధు ఏపీఎ సరస్వతి, గ్రామ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

రాబోయే వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా అధికారులంతా జాగ్రత్తలు పాటించాలని ఎంపీడీవో ఎం. అనుపమ తెలిపారు. తాళ్లరేవు మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ, సచివాలయ కార్యదర్శులతో జరిగిన సమా వేశంలో ఎంపిడిఒ అనుపమ మాట్లాడారు. తాగునీటి ఎద్దడిపై ఫిర్యాదులు అందుతున్నాయని దీనిలో భాగంగా పటవల పంచాయతీలో తాగునీటి సమస్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని పంచాయతీ కార్యదర్శి రమణమ్మకు సూచించారు. మిగిలిన పంచాయతీల పరిధిలో తాగునీటి ఎద్దడి రాకుండా ఆర్డబ్ల్యూఎస్ అధికారుల సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని ఆమె ఆదేశించారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి మల్లాడి భైరవ మూర్తి, పంచాయతీల కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



ఆక్వారంగాన్ని సిఎఎ పరిధిలోకి తేవాలి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఆక్వారంగాన్ని కోస్టల్ ఆక్వాకల్చర్ అథారిటీ (సిఎఎ) పరిధిలోకి తీసుకు రావాలని ఆల్ ఇండియా ష్రింప్ హెచరీస్ అసోసియేషన్ సూచించింది. మంగళవారం రాంకోసా అసోసియేషన్లో కాకినాడ రీజియన్ చాప్టర్ ఆధ్వర్యంలో విలేకరులతో సమావేశం నిర్వహించారు. కాకినాడ చాప్టర్ అధ్యక్షుడు సత్తి వీర్రెడ్డి మాటా డుతూ ఆక్వా రంగం ఏర్పాటు కోసం పలు కేంద్ర సంస్థల అనుమతులు తీసుకోవాల్సిన అవసరం ఉండేదని వాటి వల్ల తమను ఇబ్బందుల నుంచి గట్టెక్కించా లంటే ఆక్వారంగాన్ని సిఎఎ పరిధిలోకి తీసుకు వచ్చి తమకు సింగిల్ విండో పథకాన్ని అమలు చేసేలా కేంద్ర ప్రభుత్వ చట్టాల్లో మార్పులు చేయాలని వీర్రెడ్డి సూచించారు కాకినాడ తీర ప్రాంతంలో సుమారు 200 నుంచి 300 వరకు హేచరీలు ఉన్నాయని వాటి ద్వారా నాణ్య మైన ఉత్పత్తి జరగడమే కాక పలువురు జీవనోపాధిని పొందుతున్నా రన్నారు. ఈ ప్రాంతం నుండి మహారాష్ట్ర ఒడిసా, పశ్చిమ బెంగాల్, కర్ణాటక రాష్ట్రాలకు కూడా రొయ్య పిల్లలను ఎగుమతి చేస్తున్నట్లు చెప్పారు. అలాగే విదేశాలకు ఎగుమతి చేయడం ద్వారా విదేశీ మారకద్రవ్యం అర్జించి ఆర్థిక వ్యవస్థలో కీలకపాత్ర పోషిస్తుందని వీర్రెడ్డి తెలిపారు. సమావేశంలో అసోసియేషన్ గౌరవాధ్యక్షులు జి వెంకటేశ్వరరావు సభ్యులు బడే విజయ్ కుమార్‌లు మాట్లాడుతూ ప్రస్తుతం ఆక్వా రంగం సిఆర్‌జెడ్ వల్ల రొయ్య రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని అందువల్ల తమ ఆక్వారంగాన్ని సీఏఏలోకి తీసుకు రావాలని కోరారు. సభ్యులు ఎస్‌విఆర్ కుమార్, ఎన్ ప్రభాకర్‌రావు, ప్రత్తిపాటి వీరభద్ర కుమార్, రైతు రఘు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న అసోసియేషన్ నాయకులు

మహిళల ఆర్థిక అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి - కాకినాడ

మహిళల ఆర్థిక పురోభివద్దే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కాకినాడ సిటీ ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం జగన్నాథపురంలో 14 నుంచి 19 వ డివిజన్ వరకు ఉన్న స్వయం సహాయక సంఘాల సభ్యులకు వైయస్సార్ ఆసరా పంపిణీ కార్యక్రమం జరిగింది. సమావేశాన్ని ఎంఎల్ఎ ద్వారంపూడి, కౌడా చైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్రకళా దీప్తి, వైసిపి కాకినాడ నగర అధ్యక్షురాలు సుంకర శివప్రసన్న, కర్రి పద్మశ్రీ, అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు, మాజీ కార్పొ ్రేటర్లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కాకినాడ నగరపాలక సంస్థ ఎడిసి సిహెచ్ నాగ నరసింహారావు మాట్లాడుతూ మూడవ విడత వైయస్సార్ ఆసరా ద్వారా ఆరు డివిజన్ల పరిధిలో 493 సంఘాలకు రూ 3.65 కోట్లు, కార్పొరేషన్ పరిధిలో రూ 28 కోట్లు లబ్ధి చేకూరుతోందన్నారు. ఈ సందర్భంగా వైయస్సార్ ఆసరా నిధులు విడుదల చేసిన సిఎం వైయస్ జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తూ స్వయం సహాయక సంఘాల సభ్యుల సమక్షంలో ప్రజా ప్రతినిధులు సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్, టీపిఆర్‌ఓ మానే కృష్ణమోహన్, డిప్యూటీ మేయర్ మీసాల ఉదయ్ కుమార్, స్మార్ట్ సిటీ మాజీ చైర్మన్ అల్లి రాజబాబు, రాష్ట్ర ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి రావూరి వెంకటేశ్వరరావు, లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ఎస్ రాజు, పలువురు మాజీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.



ఆసరా చెక్కు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

నేరాలు ఘోరాలు

అనుమానాస్పద స్థితిలో బాలిక మృతి

ప్రజాశక్తి - కాకినాడరూరల్

కాకినాడ రూరల్ మండలం తిమ్మాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని సామర్ల కోట మండలం ఉండూరు గ్రామంలోని ఓ ప్రైవేట్ విద్యాసంస్థలో చదువుతున్న 12 ఏళ్ల బాలిక అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. పోలీసులు స్థానికులు అందించిన వివరాలు ప్రకారం జార్ఖండ్ రాష్ట్రం కుంతీ జిల్లాకు చెందిన సోనా కుమారి(12) అనే విద్యార్థిని అనుమానాస్పద స్థితిలో మరణించింది. బాలిక మృతిపై పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తుండగా యాజమాన్యం మాత్రం అనారోగ్యం కారణంగానే మృతి చెందినట్లు స్థానికులు తెలుపుతున్నారు. బాలిక మృతి పై సెక్షన్ 174 ఐపిసి గా కేసు నమోదు చేసి తిమ్మాపురం ఎస్ఐ నాగార్జున రాజు దర్యాప్తు చేపట్టారు. బాలిక మతదేహాన్ని పోసుమార్టం నిమిత్తం కాకినాడ జిజిహెచ్‌కు తరలించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లి గ్రామంలో వెంకటేశ్వర స్వామి గుడి సమీపంలో జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు బైక్‌లు ఢీకొన్న సంఘటనలో ఒక వ్యక్తికి తలకి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల మేరకు ఎల్లమెల్లి గ్రామానికి చెందిన పులపర్తి చంద్రరావు మురారి గ్రామంలో కూలి పని నిమిత్తం వెళ్లి బైక్‌పై తిరిగి వస్తున్న సమయంలో ఎన్‌టి రాజాపురం వద్ద రాజమహేంద్రవరం నుండి జగ్గంపేట వెళ్లే మోటార్ సైకిల్ ఢీకొనడంతో చందర్రావు తలకు తీవ్ర గాయాలయ్యాయి. సంఘనా స్థలానికి పోలీ సులు వచ్చి నేషనల్ హైవే అంబులెన్స్‌లో చంద్రరావును రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు దీనిపై కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

గంజాయి విక్రయిస్తున్న యువకులు అరెస్ట్

ప్రజాశక్తి - యానాం

యానాం నియోజకవర్గంలో గంజాయి విక్రయాలు చేస్తున్న ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్నట్లు యానాం ఎస్‌పి రఘు నాయగమ్ మంగళవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. స్థానిక అంబేద్కర్ నగర్ కు చెందిన అముదుల రాజశేఖర్,కనకాలపేట గ్రామానికి చెందిన ఉలిసి వెంకట లక్ష్మీనారాయణ (నాని)లు విశాఖ జిల్లాకు చెందిన కిముడు శత్రుఘ్న అనే యువకుడుతో కలిసి యానాంలో గంజాయి విక్రయిస్తున్నట్టు సమాచారం రావడంతో క్రైమ్ టీం అక్కడికి చేరుకుని ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుండి 9.50 గ్రాముల గంజాయి రూ.1050 నగదు స్వాధీన పరుచుకున్నారు. కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు ఎస్సై శేరు నూకరాజు తెలిపారు.

అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత

యానాంలో ఓ గుర్తు తెలియని వ్యక్తి సోమవారం పోలీసుల నుండి తప్పించుకుని స్థానిక కాకి వారి వీధిలో తన బైక్ వదిలేసి వెళ్లిపోయాడని ఎస్ఐ శేరు నూకరాజు తెలిపారు. ఈ మేరకు నిందితుడు బైక్ తనిఖీ చేస్తుండగా బ్యాగులో రూ.13 వేల విలువచేసే మద్యం ఉందని వాటిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. విచారణలో భాగంగా నిందితుడు గన్నవరం ముగ్గల గ్రామానికి చెందిన కొప్పిశెట్టి కిషోర్ నాయుడుగా గుర్తించారు. అనంతరం బైక్, అక్రమ మద్యాన్ని ఎక్సైజ్ అధికారులకు అప్పగించారు.

దళిత యువకుడి హంతకులను కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి - కోటనందూరు

దళిత యువకుడ్ని హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోటనందూరు మండల ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు రాష్ట్ర వర్కింగ్ కమిటీ ఉపాధ్యక్షులు ఆరుగుల మోషే డిమాండ్ చేశారు. మంగళవారం తొండంగిలో మతుని కుటుంబ సభ్యులను తల్లి గంగను, నాగేశ్వరరావును పరామర్శించారు. ప్రభుత్వం తక్షణమే బాధ్యత కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుని అసలు నిందితున తక్షణమే అరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీలి అప్పారావు ,మోర్త అబ్బులు, గంపల బాబురావు, కొప్పల గణేష్ ,గోరింట వరహాలు తదితరులు పాల్గొన్నారు.

దళితులపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - పిఠాపురం

తొండంగి మండలం శంగవక్షంలో దళితుల పై దాడి చేసి దళిత యువకుడు రాము మృతికి కారకులైన వారిపై చట్ట ప్రకారం కఠినచర్యలు తీసుకోవాలని ఎపి మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు గుబ్బల రాజు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక మాల మహానాడు కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముంజరపు కృపానందం అధ్యక్షతన కార్యవర్గ సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా రాజు మాట్లాడుతూ శంగవక్షం గ్రామంలో జరిగిన సంఘటనలో రాము అనే యువకుడు చనిపోవాడం దారుణమని ఇటువంటి దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దాడికి పాల్పడిన వారిని చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాని అలాగే చనిపోయిన రాము కుటుంబానికి నష్టపరిహారం పూర్తి అందించాలని, దాడిలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సహాయ అందించడంతోపాటు అట్రాసిటీ చట్టం పరిధిలో వర్తించే పరిహారాలన్నీ అందజేయాలన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావతం కాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు దార వెంకట్రావు, మాల విద్యార్థి సంఘ రాష్ట్ర కన్వీనర్ దడాల సత్తిబాబు తదితరులున్నారు.

అందరికీ సమ న్యాయం

ప్రజాశక్తి - కాకినాడరూరల్

రాష్ట్రంలో అన్ని మతాలను, అన్ని కులాలను సమాన ధృష్ఠితో చూసి అందరికీ సమన్యాయం చేస్తున్న నాయకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని కాకినాడ రూరల్ ఎంఎల్ఎ కురసాల కన్నబాబు అన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో దళిత క్రైస్తవులందరినీ ఎస్‌సిలుగా పరిగణించాలని కోరుతూ సిఎం జగన్మోహన్ రెడ్డి తిర్మానం ప్రవేశపెట్టిన నేపథ్యంలో రమణయ్యపేట వైద్యనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పలువురు క్రైస్తవ మత పెద్దలు కన్నబాబును మర్యాదపూర్వకంగా కలిసి కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలోమ కరప జడ్పిటిసి యాళ్ళ సుబ్బారావు, వైసిపి సీనియర్ నాయకులు పుల్ల కోటేశ్వరరావు, జంగా గగారిన్, వైఎస్సార్ సిపి క్రిస్టియన్ మైనారిటీ జిల్లా అధ్యక్షుడు డి.జాషువాగిరి, డాక్టర్ బి.ఇమ్మానియేల్, డాక్టర్ జోసఫ్ బెన్ని,ఏసుబాబు, రాజాజి, ఎండి రాజు, ఎం.రవికుమార్, కరప మండలం ఫెలోషిప్ ప్రెసిడెంట్ డేవిడ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

యానాం వార్తలు

ప్రజా సమస్యలపై అసెంబ్లీలో ఎంఎల్ఎ ప్రశ్నల వర్షం

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి అసెంబ్లీలో మంగళవారం యానాం నియోజకవర్గ ప్రజాసమస్యలపై ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ప్రశ్నల వర్షం కురిపించారు. సుమారు 9 ప్రశ్నలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్క రించమని అభ్యర్థించారు . సందర్భంగా ఆయన మాట్లాడుతూ యానాం జిజిహెచ్‌లో అవుట్ సోర్సింగ్ సిబ్బంది 42 మందికి గత 31నెలలుగా ఆగష్టు 2020నుంచి జీతాలు రావడం లేదని, మత్స్యకారులకు ప్రభుత్వం డిప్యూటీ తహిశీల్దార్ ఆధ్వర్యంలో ఉచిత నివేశనా స్థలాన్ని మంజూరు చేశారన్నారు. మంజూరుచేసిన పట్టాను ఇచ్చినప్పటికి వారికి గృహనిర్మాణ సబ్సిడీ తదితర ప్రయోజనాలు రాలేదన్నారు. కాని పట్టా వెనుక మాత్రం సబ్సిడీ మంజూరుచేసినట్లు పేర్కొన్నారని దీనిపై విచారణ చేయాలని డిమాండ్ చేశారు. పుదుచ్చేరి గోరిమేడులో ఇందిరానగర్‌లోని జిప్ మెర్ ఎదురుగా ఖాళీగా ఉన్న ట్రాన్సిట్ వసతి గృహాన్ని యానాం నుంచి పుదుచ్చేరికి వైద్యానికి వెళ్లే పేదరోగులకు కేటాయించాలని కోరారు. యానాంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా విద్యుత్వ్యవస్థను తక్షణం అప్ గ్రేడ్ చేయాలని కోరారు. పాంటెక్స్ ఉద్యోగులకు జీతాలు చెల్లించాలని వారికి 2019 నుంచి జీతాలు చెల్లించడంలేదని ఆయా షోరూమ్కు స్టాక్ సరఫరా చేయాలన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న నలుగురు స్టెనోగ్రాఫర్లను ఎంటిఎస్ గా క్రమబద్ధీకరించాలని వీరికి పుదుచ్చేరి అండ్ ఎఆర్ పరిపాలనా ఆమోదం ఆధారంగా 2004 లో నియమించినప్పటికి 19 ఏళ్లు అవుతున్నా పర్మినెంట్ చేయలేదన్నారు. యానాంలో సీగల్ రెస్టారెంట్‌కు డిప్యూటీ మేనేజర్, అసిస్టెంట్ మేనేజరు నియమించాలని ప్రస్తుతం ఉన్న హెడ్ వెయిటర్ మేనేజర్‌గా వ్యవహరి స్తుండటంతో నిధులు దుర్వినియోగం జరుతోందదని వీటి వ్యాపార కార్యాకలాపాలపై విచారణ చేయాలని కోరారు. యానాం కోపరేటివ్ సొసైటీ ప్రస్తుతపాలకమండలి కాలపరిమితి ఏప్రిల్ 1తో ముగుస్తున్నప్పటికి మరో 4నెలలు పొడిగించారని దీనిని ఉపసంహరించుకుని దీనికి కొత్తగా అడ్మినిస్ట్రేటర్‌ను వేయాలని ఎంఎల్ఎ అశోక్ కోరారు.

జాతీయ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఏడుగురు ఎంపిక

మహారాష్ట్ర మూర్తిజాపూర్ లో జరగబోయే 67వ జూనియర్ నేషనల్ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ పోటీలకు యానాం బాల్ బ్యాడ్మింటన్ క్లబ్ నుండి ఏడుగురు క్రీడాకారులు ఎంపికయ్యారని సెక్రటరీ కాపగంటి అనురాగ ఆదర్శ శేషసుమన్ మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు పుదుచ్చేరి రాష్ట్రం తరపున బాలుర విభాగంలో పెస్సింగి చిన్ని కృష్ణ, చింతా వాసు, కర్రి రాఘవేంద్ర వర్మ, మహమ్మద్ జాఫర్ అలీ, జగడం ప్రవీణ్ కుమార్‌లు ఎంపికయ్యారని బాలికల విభాగంలో కర్రి రమ్య తేజశ్రీ, కాపు అనూష లు ఎంపికయ్యారు. యానాం పబ్లిక్ హై స్కూల్ పిఈటి బొట్టా శ్రీనివాస్ బాలుర టీం కోచ్‌గా వ్యవహరిస్తారన్నారు. ఈ నెల 30 నుండి ఏప్రిల్ 3 వరకు పోటీలు జరగనున్నాయని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను, కోచ్ బొట్టా శ్రీనివాస్‌ను క్లబ్ ప్రెసిడెంట్, సెక్రటరీ కాపగంటి శేషసుమన్, సీనియర్ క్రీడాకారులు రాయపరెడ్డి విజయ్, రెడ్డి లోవ నరేష్, కనపర్తి వీరబాబు, ఎడ్ల శాంతి, పెనుముచ్చు అజయ్, సోమేశ్వర్ శ్రీనివాస్, వరహాల రాజు, తోటి క్రీడాకారులు అభినందనలు తెలియజేశారు.

మొక్కలు నాటిన ఆపదమిత్రలు

యానాంలో డిజాస్టర్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో వాలంటీర్లకు శిక్షణ తరగతులలో భాగంగా మంగళవారం ఆపదమిత్రలు ఆర్ ఏ ఓ మునిస్వామి, కొలతలు తూనికలు శాఖ అధికారి గణేషన్, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి వాలంటీర్లు పాల్గొని మొక్కలు నాటారు. దీనితో వాలంటీర్ల శిక్షణ మంగళవారంతో ముగిసింది.

సమస్యలు పరిష్కరించండి

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండలం రాయ భూపాలపట్నంలో ప్రజలు అనేక సమస్యలతో అవస్థలు పడుతున్నందున వెంటనే సమస్యలు పరిష్కరించాలని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామ సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ సాగర్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం టిడిపి మండల కమిటీ సభ్యుడు మన్యం ప్రసన్న కుమార్,గ్రామ కమిటీ అధ్యక్షుడు సానిపిని సురేష్‌లు మాట్లాడుతూ గ్రామ పరిధిలో రాత్రి వేళల్లో వీధిలైట్ల సమస్య తీవ్రంగా ఉందని, వీధుల్లో డ్రెయిన్లు మట్టితో పూడుకు పోతున్నాయన్నారు. వీధి కులాయిల లీకుల వల్ల తాగునీరు వధాగా పోతోందని, మంచినీటి ట్యాంకుల్లో జలగలు వస్తున్నాయని, ఎస్సీ పేటలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు. ఈ సమస్యల వల్ల ప్రజలు రోగాల బారిన పడకుండా ఈ సమస్యలన్నీ వేగవంతంగా పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పెనుమర్తి సుధీర్, నవీన్, చావా చౌదరి, త్రినాధ్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలకు ఆద్యుడు ఎన్‌టిఆర్

టిడిపితో 41ఏళ్ల ప్రయాణం నా అదృష్టం: చిక్కాల

ప్రజాశక్తి- కాకినాడ కార్పొరేషన్

:సంక్షేమ పథకాలకు ఆధ్యుడు ఎన్టీఆర్ అని ఆయన స్థాపించిన తెలుగుదేశం పార్టీ ప్రజా ఆదరణలు పొంది నిరంతరం ప్రజలకు అండగా ఉంటుందని టిడిపికి చెందిన మాజీ మంత్రి, ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు పేర్కొన్నారు. తెలుగుదేశం స్థాపించి బుధవారం నాటికి 41 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా జిల్లా టిడిపి కార్యాలయంలో మంగళవారం చిక్కాలతో పాటు కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ 41 ఏళ్ల ప్రస్థానంలో పార్టీలో కష్టపడి ఉన్న కార్యకర్తలను, నాయకులను ః సన్మానించారు. కాకినాడ సిటీ మాజీ ఎంఎల్ఏ వనమాడి కొండబాబు మాట్లాడుతూ టిడిపి అంటే ప్రజల పార్టీగానే గుర్తింపు తెచ్చుకుందన్నారు. అనంతరం 41 సంవత్సరాల నుంచి టీడీపీలో ఉన్న కార్యకర్తలను సత్కరించారు నాయకులు పలివెల రవి, రామదేవు సీతయ్య దొర, గదుల సాయిబాబా, ఎస్కే అష్రఫ్ అలీ, ఎండీ ఆన్సర్, మల్లిపూడి వీరు, కొల్లా బత్తుల అప్పారావు, బంగారు సత్యనారాయణ పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న టిడిపి నాయకులు

సాగునీటి కొరత రానివ్వం : నాగిరెడ్డి

ప్రజాశక్తి - కాజులూరు

ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యమని రాష్ట్ర అగ్రి మిషన్ వైస్ చైర్మన్ ఎం వి ఎస్ నాగిరెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలో శలపాక తణుకువాడ గొల్లపాలెం పల్లిపాలెం గ్రామాల్లో శివారు ప్రాంత భూములను పరిశీలించారు. శివారు ప్రాంతాల్లో కొంతమేరకు నీటి ఎద్దడి వున్నప్పటికి సాగునీరు అందిస్తామన్నారు. డ్రెయిన్ల నుండి నీరు తోడుకోవడానికి సంబంధించి ఆయిల్ ఖర్చులు ఇచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఉభయగోదావరి జిల్లాల రైతు విభాగం అధ్యక్షులు కొవ్వూరి త్రినాథ్ రెడ్డి నియోజకవర్గ యువనేత చెల్లిబోయిన నరేన్, జడ్‌పిటిసి వెంకట సుబ్బారావు, సహకార సంఘ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కృష్ణారెడ్డి, గుత్తుల గోవిందరావు తదితర రైతులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి దాతలు సహకరించాలి

ప్రజాశక్తి - పెదపూడి

విద్యాభివృద్ధికి దాతలు సహకరించాలని రాజమహేంద్రవరంలో గల హితకారిణి సమాజం రాష్ట్ర డైరెక్టర్ వుండ్రు సత్యనారాయణ, సర్పంచ్ వుండ్రు చంద్రకళ కోరారు. కరకుదురు గ్రామంలో జడ్‌పి ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థి తలాటం మురళీ రూ. 3 లక్షల 25 వేలు గల కంప్యూటర్, ప్రింటర్, ఇతర విద్యాసామగ్రి, దుర్గాదేవి ఆలయ అభివృద్ధికి మరో రూ. లక్ష విరాళం ప్రకటించారు. ఆ విరాళం మంగళవారం మురళీ మేనమామ పాఠం శెట్టి త్రిమూర్తులు సర్పంచ్ చంద్రకళ, సత్యనారాయణ, హెచ్‌ఎం కమలారాణికి, ఆలయాల కమిటీకి అందజేశారు.

ట్రెజరీ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షునిగా శివయ్య

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ ట్రెజరీ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షునిగా గాలి శివయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ట్రెజరీ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం మంగళవారం కాలనీ పార్క్ ఆవరణలో జరిగింది. అనంతరం నూతన కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ గౌరవాధ్య క్షులుగా అట్లూరి శివరామకష్ణయ్య, ప్రధాన కార్యదర్శి గొల్లమందల రాజేష్, ఉపాధ్యక్షులుగా పి.రాజారాంజీ, జాయింట్ సెక్రెట రీలుగా వి. సోమశేఖర్, ఎస్ రమణ, వైఎన్‌వివి సత్యనారాయణ, ట్రెజరర్‌గా డి.మల్లికార్జున రావు, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా వి.రాంబాబు, వి.సుందర్ రావు, ఎం.సూర్యనారాయణ, ఆర్‌ఎస్ శాంతారాం, జీవిపి సాగర్, ఎస్ కిరణ్ కుమార్ ఎన్నికయ్యారు

విజ్ఞానదాయకంగా ప్రాజెక్ట్ ఎక్స్‌పో

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో ఒక రోజు ప్రాజెక్ట్ ఎక్స్పో ఈవెంట్ నిర్వహించినట్లు విభాగాధిపతి ప్రీతం కుమార్ దాస్ తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు 57 బందాలుగా పోస్టర్, నమూనా ద్వారా తమ వినూత్నత లోచనలు అద్దం పట్టే విధంగా ప్రాజెక్ట్ ఎక్స్‌పో నిర్వహించారు. వివిధ విభాగాధిపతులు పి గంగాధర రావు , ఎన్ భానుతేజ ముఖ్య అతిథులుగా టాప్ ప్రాజెక్టులను ఎంపిక చేశారు



ఇఒ ఆజాద్ ,చైర్మన్ ఐ.వి.రోహిత్ ల సమక్షంలో లెక్కిస్తున్న సిబ్బంది

సత్యదేవుని హుండీల లెక్కింపు

- ఆదాయం రూ.3. 31 కోట్లు

ప్రజాశక్తి - అన్నవరం

అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారికి హుండీల లెక్కింపు ద్వారా రూ. 3,31,57,125 ఆదాయం లభించింది.జ మంగళవారం కొండపైన నిత్య కళ్యాణ మండపంలో దేవస్థానం ఇఒ. చంద్రశేఖర్ ఆజాద్, చైర్మన్ ఐ.వి రోహిత్‌ల సమక్షంలో దేవస్థానం అధికారులు 58 రోజులపాటు వచ్చిన వివిధ హుండీల ఆదాయాన్ని లెక్కించారు ఈ లెక్కింపులో 145 గ్రాముల బంగారం, 800 గ్రాముల వెండి, ఇంకా వివిధ దేశాలకు చెందిన కరెన్సీ లభించినట్లు అధికారులు తెలిపారు. లెక్కింపు కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు బద్రీ నారాయణ, వివిధ విభాగాల ఎఇలు, ఇంజనీరింగ్ అధికారులు, .వ్రత పురోహితులు, స్వచ్ఛంద సేవకులు పాల్గున్నారు,.

ఎమ్‌డియుడబ్ల్యూఎ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండల దళిత యునైటెడ్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఎం.డి.యూడబ్ల్యూ.ఏ.) నూతన కార్యవర్గం ఎన్నిక మంగళవారం జరిగింది. అడహక్ కమిటీ చైర్మన్‌గా వ్యవహరించిన పులపకూర అప్పారావు ఆధ్వర్యంలో కమిటీ ఎన్నిక జరిగింది. ఈ కమిటీని జడ్‌పి మాజీ చైర్మన్ దున్న జనార్దనరావు మంగళవారం ప్రకటించారు. అధ్యక్షులుగా వెంటపల్లి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శిగా తాడి సన్ముఖరావు, ఉపాధ్యక్షులుగా గోడి భాస్కరరావు, వడ్డి సిద్ధార్థ, మేడపాటి దేవానంద్, నల్లి ఈశ్వరరావు,సహ కార్యదర్శిగా ఊడా సత్య శ్రీనివాస్,గుత్తాల బాలకృష్ణలు ఎన్నికైనట్లు తెలిపారు. వీరిని ఎంపిపి రాయుడు సునీత గంగాధర్ తన కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో కాశి లక్ష్మణస్వామి, జక్కల ప్రసాద్‌బాబు, బోయిడి వేణుగోపాల్, దాసరి వేణుగోపాల్, దడాల బుజ్జి బాబు, ఎలిపే నాగేశ్వరరావు, మోర్త భైరవమూర్తి, రాయుడు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పోయినది

నిడదవోలు మండలం, కాటకోటేశ్వరం గ్రామం, డి.నెం. 8 కాపురస్తులు **బొడ్డుల మార్త రత్నం, భర్త: రాజేష్** అను నాయొక్క **పాస్‌పోర్టు నెం. యు0361227** ది. 16-03-2023న కాటకోటేశ్వరం నుంచి నిడదవోలు ఆటోలో వెళ్తే దారి మార్గంలో నా యొక్క పాస్‌పోర్టు పోయినది. కావున ఎవరికైనా దొరికినచో నాకు అందజేయగలరు.

బొడ్డుల మార్త రత్నం
భర్త: రాజేష్, ఫోన్: 90594 51336

యానిమేటర్ల అక్రమ వసూళ్లపై విచారణ

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

పెదబ్రహ్మదేవం గ్రామంలో డ్వాక్రా గ్రూపుల నుంచి యానిమేటర్లు డబ్బులు వసూలు చేస్తున్నారని డ్వాక్రా సంఘ మహిళలు ఇటీవల స్పందనలో పిర్యాదు చేయడంతో మంగళవారం ఎపిఎం ప్రశాంతి విచారణ చేపట్టారు. ఆ పెదబ్రహ్మదేవం డ్వాక్రా సంఘాలతో ఆమె ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భముగా పలువురు మహిళలు మాట్లాడుతూ బ్యాంకు నుండి ఇటీవల తమ సంఘం రూ.10 లక్షలు రుణం తీసుకోగా లక్షకు వెయ్యి రూపాయలు చొప్పున రూ.10 వేలు ఇవ్వాలని గ్రామానికి చెందిన యానిమేటర్ డిమాండ్ చేసినట్టు తెలిపారు. . ఒక్కో డ్వాక్రా గ్రూపు నుంచి రూ. 10 వేలు వసూలు చేస్తున్నారని, ఇవి కాకుండా వ్యక్తిగతంగా డ్వాక్రా గ్రూప్ సభ్యుల నుండి రూ. 500లు వసూళ్ల చేస్తున్నారని వారు ఆరోపించారు. పని చేసినందుకు ప్రభుత్వం యానిమేటర్లకు జీతాలు ఇస్తున్నా కష్టపడి తీసుకున్న రుణాలను తిరిగి కట్టుకుంటూ కుటుంబాలను పోషించు కుంటున్న సభ్యులను నిర్బంద వసూళ్ల ద్వారా వేధిస్తున్నారని పలువురు సభ్యులు ఫిర్యాదు చేశారు. భర్తలు లేక ఏదో విధంగా కష్టపడి కుటుంబాలను పోషించు కుంటున్న తమవద్ద నుంచి సంతోషంగా ఇచ్చింది తీసుకోకుండా ఇలా అధిక మొత్తంలో డబ్బులు డిమాండ్ చేస్తే రేపు తాము తీసుకున్న రుణాలు ఎలా చెల్లించాలని ప్రశ్నించారు. ఈ సందర్భంగా డబ్బులు అక్రమ వసూళ్ళకు పాల్పడుతున్న గ్రామంలోని నలుగురు యానిమేటర్ల పైనా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. దానితో డ్వాక్రా సభ్యుల నుండి ఏపీఎం వాంగ్మూలాలను రికార్డు చేశారు. వాటిని జిల్లా కలెక్టర్ కు తదుపరి చర్యల నిమిత్తం నివేదిక అందజేయనున్నట్టు తెలిపారు.

తల్లిదండ్రులను వృద్ధాశ్రమాలకు తరలించొద్దు

ప్రజాశక్తి - తాళ్లరేవు

ప్రస్తుత కాలంలో కన్న తల్లిదండ్రులను వృద్ధాశ్రమాలకు తరలిస్తూ చాలామంది నిర్లక్ష్యం చేస్తున్నారని దీనివల్ల వృద్ధులైన తల్లిదండ్రులు కన్నబిడ్డలు దగ్గర లేక ఎంతో మానసిక వేదనకు గురవుతున్నారని, తల్లిదండ్రులను వృద్ధాశ్రమాలకు పంపవద్దని విశ్రాంత ఉపాధ్యాయులు బొడ్డు కష్ణమూర్తి, అగ్నికుల క్షత్రియ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొడ్డు సత్యనారా యణల కుటుంబం విజ్ఞప్తి చేశారు. కోరంగి పంచాయతీ బొడ్డు చిన వెంకటాయపాలెం వారి స్వగహంలో మంగళవారం నిర్వహించిన ఆత్మీయ కుటుంబ సమావేశంలో లేకరులతో మాట్లాడారు. ఇటీవల వీరు తమ తల్లిదండ్రులు బొడ్డు బైరవ స్వామి, నాగమాంబల జ్ఞాపకార్థం ఇంటి వద్ద ఒక అందమైన ప్రాంగణంలో వారి కాంస్య విగ్రహాలు ఏర్పాటు చేశారు. ఈ విగ్రహాలను ఏప్రిల్ ఒకటో తేదీన ప్రముఖులచే ప్రారంభించనున్నట్లు ప్రకటించారు.

దావా సమన్లు

మహారాజశ్రీ రామచంద్రపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

O.S. No. 33/2022

Between:
సబ్బెళ్ళ మంగాయమ్మ ...వాది
మరియు
1) రావు వెంకటపతి రాజేంద్ర
2) రావు ఆండాళ్ళు ...ప్రతివాదులు

ప్రతివాదులు :
1వ ప్రతివాది: **రావు వెంకటపతి రాజేంద్ర**
S/o. వెంకట రమణారావు, వయస్సు 60 సం॥లు హిందూ, రిటైర్డ్ హెడ్‌మాస్టార్, R/o. డో.నెం.220/14, C/o. మల్లిబాబు హౌస్, శ్రీరాంపురం రోడ్, దివాన్ చెరువు, రాజమహేంద్రవరం, తూ॥గో॥ జిల్లా, రాజమహేంద్రవరం JCJC.
2వ ప్రతివాది: **రావు ఆండాళ్ళు**
W/o. వెంకటపతి రాజేంద్ర, వయస్సు 55 సం॥లు హిందూ, గృహిణి, R/o. డో.నెం. 220/14, C/o. మల్లిబాబు హౌస్, శ్రీరాంపురం రోడ్, దివాన్ చెరువు, రాజమహేంద్రవరం, తూ॥గో॥ జిల్లా, రాజమహేంద్రవరం JCJC.

పై నెంబరు దావాలో శ్రీ కోర్టువారు మీకు ఎన్నిసార్లు సమన్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీ హాజరు నిమిత్తం **ది. 06-04-2023 తేదీన పై కోర్టు నందు ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయముగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి తమ ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల శ్రీ కోర్టువారికి తెలియపరుచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియపరచడమైనది.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి)

కోటిపల్లి లోవరాజు
జి. మల్లేశ్వరరావు, అడ్వకేట్స్
రామచంద్రపురం
ది. 28-03-2023 రామచంద్రపురం. సెల్: 9848950994

మహారాజశ్రీ అమలాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఈ.ఎ. నెం. 142/2022 ఇన్
ఈ.ఎ. నెం. 67/2018 ఇన్
ఈ.పి. నెం. 31/2016 ఇన్
ఒ.యస్. నెం. 200/2011

బిట్వీన్:
యర్రంశెట్టి తాతయ్యకృష్ణసాగర్
-పిటిషనరు/క్లెయిమెంట్
మరియు
పప్పు భాస్కరరావు, వగైరాలు
-రెస్పాండెంట్లు/డి. హెచ్. ఆర్/ జె.డి.ఆర్ 1 & 2

టు,
__2వ రెస్పాండెంటు:__ యర్రంశెట్టి సత్తిబాబు, తండ్రి: తాతయ్యనాయుడు, ముక్కామల, అంబాజీపేట మండలం, డా॥ బి.ఆర్.ఎ.కోనసీమ జిల్లా.
__3వ రెస్పాండెంటు:__ యర్రంశెట్టి సత్య అంబరీష్, తండ్రి: సత్తిబాబు, ముక్కామల, అంబాజీపేట మండలం, డా॥ బి.ఆర్.ఎ.కోనసీమ జిల్లా.

ఈ నెంబరులో 2 మరియు 3 రెస్పాండెంట్లు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపించిననూ మీరు వాటిని తీసుకోనందున శ్రీ కోర్టు వారు పబ్లికేషను ద్వారా నోటీసు ఆర్డరు చేసినారు. సదరు పిటిషను వాయిదా **ది. 06-04-2023వ తేదీన అయి ఉన్నది.** కావున సదరు తేదీని పై కోర్టు వారి ఎదుట **ఉదయం గం॥ 10.30లకు** స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలను తెలియచేసుకొనవలెను. లేనిచో పిటిషను పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

శ్రీ ఎన్.వి.కె.శర్మ, అడ్వకేట్
అమలాపురం, సెల్:9849142007
9849276623

మహారాజశ్రీ అమలాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఈ.ఎ. నెం. 143/2022 ఇన్
ఈ.ఎ. నెం. 67/2018 ఇన్
ఈ.పి. నెం. 31/2016 ఇన్
ఒ.యస్. నెం. 200/2011

బిట్వీన్:
యర్రంశెట్టి తాతయ్యకృష్ణసాగర్
-పిటిషనరు/క్లెయిమెంట్
మరియు
పప్పు భాస్కరరావు, వగైరాలు
-రెస్పాండెంట్లు/డి. హెచ్. ఆర్/ జె.డి.ఆర్ 1 & 2

టు,
__2వ రెస్పాండెంటు:__ యర్రంశెట్టి సత్తిబాబు, తండ్రి: తాతయ్యనాయుడు, ముక్కామల, అంబాజీపేట మండలం, డా॥ బి.ఆర్.ఎ.కోనసీమ జిల్లా.
__3వ రెస్పాండెంటు:__ యర్రంశెట్టి సత్య అంబరీష్, తండ్రి: సత్తిబాబు, ముక్కామల, అంబాజీపేట మండలం, డా॥ బి.ఆర్.ఎ.కోనసీమ జిల్లా.

ఈ నెంబరులో 2 మరియు 3 రెస్పాండెంట్లు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపించిననూ మీరు వాటిని తీసుకోనందున శ్రీ కోర్టు వారు పబ్లికేషను ద్వారా నోటీసు ఆర్డరు చేసినారు. సదరు పిటిషను వాయిదా **ది. 06-04-2023వ తేదీన అయి ఉన్నది.** కావున సదరు తేదీని పై కోర్టు వారి ఎదుట **ఉదయం గం॥ 10.30లకు** స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలను తెలియచేసుకొనవలెను. లేనిచో పిటిషను పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

శ్రీ ఎన్.వి.కె.శర్మ, అడ్వకేట్
అమలాపురం, సెల్:9849142007
9849276623

నోటీసు

మహారాజశ్రీ రామచంద్రపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో


I.A. 76/2022; O.S. 33/2022

Between:
సబ్బెళ్ళ మంగాయమ్మ ...పిటీషనర్ / వాది
మరియు
1) రావు వెంకటపతి రాజేంద్ర
2) రావు ఆండాళ్ళు...రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

రెస్పాండెంట్స్ / ప్రతివాదులు:
1వ రెస్పాండెంట్ / 1వ ప్రతివాది:
రావు వెంకటపతి రాజేంద్ర,
S/o. వెంకట రమణారావు, వయస్సు 60 సం॥లు, హిందూ, రిటైర్డ్ హెడ్‌మాస్టార్, R/o. డో.నెం.220/14, C/o. మల్లిబాబు హౌస్, శ్రీరాంపురం రోడ్, దివాన్ చెరువు, రాజమహేంద్రవరం, తూ॥గో॥ జిల్లా, రాజమహేంద్రవరం JCJC.
2వ రెస్పాండెంట్ / 2వ ప్రతివాది:
రావు ఆండాళ్ళు, W/o. వెంకటపతి రాజేంద్ర, వయస్సు 55 సం॥లు, హిందూ, గృహిణి, R/o. డో.నెం. 220/14, C/o. మల్లిబాబు హౌస్, శ్రీరాంపురం రోడ్, దివాన్ చెరువు, రాజమహేంద్రవరం, తూ॥గో॥ జిల్లా, రాజమహేంద్రవరం JCJC.

పై దావా గ్రంథంలో పిటీషనర్ గారు దాఖలు చేసుకున్న I.A. 76/2022లో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున **ది. 06-04-2023 తేదీన పై కోర్టు నందు ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి తమ ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల శ్రీ కోర్టువారికి తెలియపరుచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియపరచడమైనది.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి)

కోటిపల్లి లోవరాజు
జి. మల్లేశ్వరరావు, అడ్వకేట్స్
రామచంద్రపురం
ది. 28-03-2023 రామచంద్రపురం. సెల్: 9848950994



శ్రద్ధాంజలి


మాకు అత్యంత ఆత్మీయులు,
కె.సావరం గ్రామ సర్పంచ్
శ్రీ రామకృష్ణ గారి తండ్రి గారు
శ్రీ నార్ని నానాజీ గారి
ఆకస్మిక మరణానికి చింతిస్తూ...
వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ
సానుభూతిని తెలియజేస్తున్నాం...

బొక్కా శ్రీనివాస్
సర్పంచ్, పాలంగి

కీ॥శే॥ నార్ని తాతాలు (నానాజీ) గారు
జనసేన పార్టీ నాయకులు,
నిడదవోలు నియోజకవర్గం
కె.సావరం, ఉండ్రాజవరం మండలం

పంచాయతీ పాలకవర్గ సభ్యులు,
సచివాలయ సిబ్బంది,
వాలంటీర్లు, అభిమానులు.

యం.డి.హసన్ జానీ, కార్యదర్శి



శ్రద్ధాంజలి

కె.సావరం గ్రామ సర్పంచ్
శ్రీ రామకృష్ణ గారి తండ్రి గారు
మాకు అత్యంత ఆప్తులు
శ్రీ నార్ని నానాజీ గారి,
ఆకస్మిక మరణానికి చింతిస్తూ...
వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ
సానుభూతిని తెలియజేస్తున్నాం...

కాకర్ల కరుణాకర్
ఎంపిటిసి, కె.సావరం

కీ॥శే॥ నార్ని తాతాలు (నానాజీ) గారు
జనసేన పార్టీ నాయకులు,
నిడదవోలు నియోజకవర్గం
కె.సావరం, ఉండ్రాజవరం మండలం

పంచాయతి పాలకవర్గ సభ్యులు,
సచివాలయ సిబ్బంది,
వాలంటీర్లు, గ్రామ ప్రజలు.

యం.డి.హసన్ జానీ, కార్యదర్శి

గ్రామపంచాయతీ కార్యాలయము, మూలస్థాన అగ్రహారం

టెండరు నోటీసు

రి.క. నెం./2023 తేది.28-03-2023

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆలమూరు మండలంలోని మూలస్థాన అగ్రహారం గ్రామపంచాయతీకి 2023-2024 సంవత్సరమునకు ఈ దిగువ షెడ్యూల్ దాఖలా సామాన్లు సప్లై చేయుటకు గాను టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు ది. 31-03-2023 సంవత్సరము తేదీన ఉదయము 12.00 గంటల వరకు మూలస్థాన అగ్రహారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతిని మరియొకరిచే గాని టెండర్లు తీసుకొనబడి సదరు సీల్డ్ టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 2.00 గంటలకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షములో తెరవబడును. టెండరు ప్రక్రియకు సంబంధించి ఇతర విషయములు కొరకు గ్రామపంచాయితీ పనిచేయు వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును. ధరావత్తు చెల్లించని టెండర్లు స్వీకరించబడవు.

వ.సం.	అయిటముల వివరములు	టెండరు ధరావత్తు
1	2023-24 సంవత్సరమునకు గాను గ్రామపంచాయతీకి కావలసిన (PH సామాగ్రి) ముగ్గు, బ్లీచింగ్, హైపోక్లోరైడ్ మొదలగు ప్రజారోగ్య సామాన్లు సప్లై చేయుట	రూ. 100/-
2	2023-24 సంవత్సరమునకు గాను గ్రామపంచాయతీకి కావలసిన (PWS సామాగ్రి) చేతి పైపులు మరియు కుళాయి విడి భాగములు సప్లై చేయుట	రూ. 100/-
3	2023-24 సామాగ్రి సంవత్సరమునకు గాను గ్రామపంచాయతీకి కావలసిన ఎలక్ట్రికల్ సామాగ్రి మరియు విడి భాగములు సప్లై చేయుట	రూ. 100/-

లంక వరప్రసాదరావు
సర్పంచ్, గ్రామపంచాయితీ
మూలస్థాన అగ్రహారం

సం/- **పి.రాజు**
పంచాయితీ కార్యదర్శి
మూలస్థాన అగ్రహారం, ఆలమూరు మండలం

In the Court of the IVth Additional District Judge, Kakinada (MACT)

M.V.O.P. No. 109/2022

Between:
Kakara Putravathi and Others ...*Petitioners*
AND
Penkey Nagababu and Others ...*Respondents*

To:
R-1: Penkey Nagababu, S/o. Adinarayana, Chebrolu, Gollaprolu Mandal
(Driver of Lorry bearing No. AP 31 U 4235)
R-2: Myrala Ramesh, S/o. Apparao, R/o. D.No. 1-68, P&T Colony, Valasapakala, Vakalapudi, Kakinada.
(Owner of Lorry bearing No. AP 31 U 4235)

పై నెంబరు పిటిషన్‌లో 1వ మరియు 2వ రెస్పాండెంట్స్ అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 13-04-2023వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరు అయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

DUDALA LAKSHMANA RAO
Advocate, Kakinada
Cell: 8822112345

ప్రకటన

మా క్లయింటు, తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రి కాపురస్తులు **(లేటు) చలుమూరు వెంకటేశ్వరరావు గారి కుమారుడు చలుమూరు వెంకట శ్రీనివాస్ గారు** మాకు యిచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

మా క్లయింటుకు మరియు **చలుమూరు హరికృష్ణ తులసీ మోహనరావు గారి భార్య చలుమూరు అనురాధ** గారికి జాయింటుగా రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో R.S. No. 370/2, 370 భూమి లేఅవుట్ కాబడిన ప్లాను దాఖలా ప్లాటు నెం. 46లో చ॥గ॥లు 540 మరియు ప్లాటు నెం. 47లో చ॥గ॥లు 540 వెరశి 1080-0 చ॥గ॥లు స్థలమును ది. 17-04-2002 తేదీన మావూరి సూర్యకాంతం వగైరాల ద్వారా నెం. 1665/2002 రిజిస్ట్రేషన్ క్రయ దస్తావేజు రీత్యా మరియు ది. 09-05-2011 తేదీని రావాడ వెంకట సునీత మరియు రావాడ శ్యామల గార్ల వల్ల మా క్లయింటు మరియు చలుమూరు అనురాధ గారు నెం. 2669/2011 మరియు నెం. 2670/2011 రిజిస్టర్డు క్రియ దస్తావేజుల రీత్యా క్రయం పొందియున్నారు. సదరు మా క్లయింటు పైన తెలిపిన ఒరిజినల్ దస్తావేజులు మరియు వాటి ఒరిజినల్ లింకు దస్తావేజులతో ది. 20-03-2023 తేదీన రాజమండ్రి మెయిన్‌రోడ్‌లో గల పాత కూరగాయల మార్కెట్, గాంధీ మరియు నెహ్రూ విగ్రహముల ప్రాంతములో మా క్లయింటు ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ లింకు దస్తావేజులు అనగా ది. 31-03-1995 తేదీన భీమవరపు సత్తిరాజు గారి నుండి రేలంగి శ్రీరామచంద్రరావు మరియు లక్ష్మి శారదలు క్రియం పొందిన రిజిస్ట్రేషన్ నెం. 6041/1995 మరియు నెం. 6042/1995, రెండు క్రయ దస్తావేజులు పోయినవి. ఎంత వెదికినను దొరికియుండలేదు.

కావున పైన తెలిపిన ఒరిజినల్ క్రియ దస్తావేజులు అనగా ది. 31-03-1995 తేదీ గల రిజిస్ట్రేషన్ నెం. 6041/1995 మరియు 6042/1995 (SRO, రాజమండ్రి) ఎవరికైనా దొరికిన ఎడల మా క్లయింటుకు గాని, ఈ దిగువ చిరునామా వారికి గాని అందజేయగలరని కోరడమైనది.

చల్లా దుర్గాప్రసాదరావు (నోటరీ)
చల్లా చంద్రశేఖర్
చల్లా ఎన్.వి.భారతి, అడ్వకేట్స్
36-28-12, ఇన్నీసుపేట
సాయిబాబా గుడి వద్ద,
రాజమండ్రి రాజమండ్రి-533101
తేది:28-3-23 ఫోన్: 9966674555

మహారాజశ్రీ 1వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

E.A. 76/2021, E.P. 33/2013
O.S. 702/2005

Between:
దిండి సత్యనారాయణ
-పిటిషనర్/క్లైమెంట్
AND
శ్రీరామ్ చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్
-రెస్పాండెంట్స్/DHR
కరణం సత్యనారాయణ, S/o. పాపారావు, డో.నెం. 3-125, రాజానగరం, తూ॥గో॥జిల్లా.
-రెస్పాండెంట్/JDR

పై నెంబరు పిటిషన్‌లో రెస్పాండెంటు/JDR ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 31-3-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు గాని, మీ తరపు వారసులుగా ఈక్రింది షెడ్యూలు ఆస్తికి సంబంధించిన ఏవిధమైన ఆక్షేపణలు ఉన్నయెడల స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

__షెడ్యూలు:__ తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రి జిల్లా-రిజిస్ట్రారు వారి ఆఫీసులో చేరిన రాజమండ్రి రూరల్ కోలమూరు గ్రామ పంచాయితీకి చెందిన దస్తావేజులు నెంబరు 2244/2009, Dt. 29-10-2009, SRO, పిడింగొయ్య, ఆర్.యస్. నెం. 779/1రు చ॥గ॥ 200ల్కు, చ॥మీ॥ 167-22 ర్లు ఖాళీ స్థలం యిందుకు హద్దులు.
తూర్పు: రోడ్డు అ. 24-0లు. **దక్షిణం:** ఈ ప్లాటు నెం. 8రు, **పడమర:** ప్లాటు నెం. 6రు, **ఉత్తరం:** యీ నెంబరు దాఖలా యితరుల తాలూకు మిగతా స్థలం అ. 75-0లు.
యీ హద్దుల మధ్య చ॥గ॥ 200ల్కు, చ॥మీ॥ 167-22ర్లు స్థలమున్నూ యిందుల తరుజల పాషాణాది మామూలు యీజిమెంట్ హక్కులతో సహా.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

సూరంపూడి ఎస్.శ్రీనివాస్
సూరంపూడి ఎస్.శ్రీహరి
సూరంపూడి హృతిక్
అడ్వకేట్లు, మంగళవారపుపేట
రాజమండ్రి రాజమండ్రి
28-3-23 సెల్: 9394448666